'కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం'

కౌటాల, మే 24 : కాంగ్రెస్ పాలనలో సిర్పూర్ నియోజకవర్గ అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆరోపించారు. మండల కేంద్రం లోని సదాశివపేటలో శుక్రవారం రాత్రి బీజేపీ, బీఎస్పీ పార్టీలకు రాజీనామా చేసి, ఆయనతో నడిచేందుకు పలువురు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధే తప్ప, కాంగ్రెస్ పాలనలో ఏమీ జరుగలేదని విమర్శించారు. అప్పుడు మంజూరుచేసిన పనుల టెండర్లను ప్రభుత్వం రద్దు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌటాల మండలం గుండాయిపేట వద్ద వార్దా నదిపై వంతెన నిర్మాణానికి కేసీఆర్ ప్రభుత్వం రూ.75 కోట్లు మంజూరు చేస్తే, రద్దు చేసిందని దుయ్యబట్టారు. తాను కాంగ్రెస్‌లో చేరే ముందు సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడిన సమయంలో వార్దా నదిపై వంతెన నిర్మాణానికి సానుకూలంగా స్పందించారని, ఆ తర్వాత రద్దు చేయించారని ఆరోపించారు. అలాగే నియోజకవర్గంలో 11 రోడ్లు అవసరమున్నాయని, మంజూరు చేయించాలని మంత్రి సీతక్కను కోరగా, సానుకూలంగా స్పందించినా వాటి ఊసేలేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం చింతలమానేపల్లి మండలం గూడెం వద్ద ప్రాణహితపై రూ.100 కోట్లతో మంజూరు చేసిన వంతెనతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ఆదివారం చింతలమానేపల్లి మండలంలో నిర్వహించే కార్యకర్తల సమావేశంలో కార్యకర్తలు, కోనేరు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అటవీ అనుమతుల జారీకి చర్యలు

- పీసీలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

నస్పూర్, మే 24 : రాష్ట్రంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో అవసరమైన అటవీ అనుమతుల జారీకి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అన్నారు. హైదరాబాద్ నుంచి శనివారం మంత్రి సీతక్కతో కలిసి మంచిర్యాల కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. అటవీ ప్రభావిత ప్రాంతాల్లోని గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అటవీ అనుమతులు తక్షణమే మంజూరు చేయాలన్నారు. అటవీసరమైతే అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణలో పనులు జరిగేలా చూడాలని తెలిపారు. పనుల పురోగతికి 28న నివేదిక అందించాలన్నారు. ఇక్కడి నుంచి కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో పోడు భూముల్లో వెదురు మొక్కల పెంపకంపై గిరిజనులకు అవగాహన కల్పించి, సాగు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 1980కి ముందు నుంచి వినియోగంలో ఉన్న మట్టి రోడ్లను సీసీ, బీటీ రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు భారత ప్రభుత్వ జీవో ప్రకారం అవకాశం ఉందని, ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు.

'ప్రభుత్వ' విద్యార్థులకు ర్యాంక్‌లు

ప్రసన్నకుమార్

నసకంటి సంతోషి

సీసీసీ నస్పూర్, మే 24 : పాలిసెట్‌లో నస్పూర్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. శనివారం పాలిసెట్-2025 ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలవగా, నస్పూర్ పట్టణంలోని తీగల్‌పహాడ్ జడ్పీ పాఠశాల పదోతరగతి చదివిన విద్యార్థి గోనె ప్రసన్న కుమార్ (1735), నసకంటి సంతోషి (1872) ప్రతిభ చూపినట్లు హెచ్ఎం రామన్న తెలిపారు. ప్రసన్న కుమార్‌కు బెల్లంపల్లిలోని టీజీ ఎస్ఆర్‌జేసీలో, సంతోషికి నిర్మల్‌లోని టీజీ ఎస్ఆర్‌జేసీలో సీటు సాధించినట్లు పేర్కొన్నారు. హెచ్ఎంతో పాటు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

FINANCE

★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

CHANGE OF NAME

★I, AMEENA BINTH HASAN AL YAFAI, W/o. Shaik Hasan Bin Samad Bamer Ali Amodi, Age: 46 yrs., Occ: Housewife, R/o. H.No. 1-61/3, Kagaznagar, Komaram Bheem, TS-504 296. I have Changed My Name AMEENA BINT HASSAN YAFAI to AMEENA BINTH HASAN AL YAFAI for all Records purposes.
NT-350517

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఎస్సార్పీ-3లో అక్రమ వసూళ్లు !

- వెంటిలేషన్ సెక్షన్ ఆఫీసర్‌పై సీఎండీకి కార్మికుల ఫిర్యాదు
- అధికారులను విచారించిన జీఎం
- దర్యాప్తు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

సేఫ్టీ డిపార్ట్‌మెంట్‌కు బదిలీలు, రెస్ట్ కల్పిస్తామంటూ వసూలు చేశారని ఆరోపణ

ఎస్సార్పీ-3 గని ముఖద్వారం

శ్రీరాంపూర్, మే 24 : శ్రీరాంపూర్ ఏరియా ఎస్సార్పీ-3 గనిలో సేఫ్టీ డిపార్ట్‌మెంట్‌లోని వెంటిలేషన్ సెక్షన్ ఆఫీసర్ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. సేఫ్టీ డిపార్ట్‌మెంటుకు బదిలీ చేస్తామని, రెస్ట్‌లు కల్పిస్తామని, సర్వేస్‌లో పనులు కల్పిస్తామంటూ 25 మంది వద్ద సుమారు రెండేళ్లుగా రూ.15 లక్షలు అక్రమంగా వసులు చేసినట్లు ఆరోపణలున్నాయి. సింగరేణిలో జనవరి 26, జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, ఆగస్టు 15, సింగరేణి డే 23 డిసెంబర్, రక్షణ వారోత్సవాల వేడుకలకు యాజమాన్యం అంతంత మాత్రంగానే నిధులు కేటాయిస్తున్నది. అధికారుల మెప్పు కోసం గనులపై, ప్రగతి స్టేడియంలో నిర్వహించే వేడుకలకు వెచ్చించేందుకు కార్మికుల నుంచి అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతూ కార్మికులకు అనధికారికంగా రెస్ట్‌లు ఇస్తున్నారనే విమర్శలున్నాయి. ఆర్భాటాలకు పోయి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, సంస్థ ఉద్యోగుల పని గంటలను దుర్వినియోగం చేస్తున్నారు. ఒక్కో గనికి సుమారు 30 మంది ఉద్యోగులను ప్రతి కార్యక్రమానికీ అనధికారికంగా వినియోగించుకుంటున్నారు. గనిపై నిర్వహించే కార్యక్రమాలు, అధికారుల ప్రొటోకాల్ వారి ఖర్చులకు కూడా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలున్నాయి. కార్మికులు రెస్ట్‌లు కల్పిస్తారనే ఆశతో, అధికారుల ఆదేశాలతో వేలాది రూపాయలు ఇస్తున్నారు. ఉన్నతాధికారుల ప్రోత్సాహంతోనే అదునుగా చేసుకొని ఎస్ఆర్పీ-3 గనిలో వెంటిలేషన్ ఆఫీసర్ ఉద్యోగుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. డబ్బులు ఇవ్వని కార్మికులపై ఇతర డిపార్ట్‌మెంట్లకు బదిలీ వేటు వేస్తున్నారు. దీంతో ఎస్ఆర్పీ-3గనిలో అక్రమ వసూళ్లపై ఉద్యోగులు నేరుగా సంతకాలు చేసిన కాపీలు సంస్థ సీఎండీ బలరామ్‌కు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేశారు. డబ్బులు ఇచ్చిన వారికి సర్వేస్‌లో, సేఫ్టీ డిపార్ట్‌మెంటుకు బదిలీ చేయక పోవడంతో అక్రమ వసూళ్ల బయటికి వచ్చాయి. దీంతో ఇది వరకే డబ్బులు ఇచ్చిన 25 మంది కార్మికులను సేఫ్టీ డిపార్ట్‌మెంటు నుంచి షిఫ్ట్‌లకు బదిలీ చేశారు. దీంతో అవాక్కయిన కార్మికులు తాము డబ్బులు ఇచ్చామని, తిరిగి తమను షిఫ్ట్‌లకు ఎలా బదిలీ చేస్తారని మేనేజర్ దృష్టికి, కార్మిక సంఘాల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోలేదు. దీంతో కార్మికులు గనిపై నిరసన తెలిపారు. ఎస్ఆర్పీ 3 గనిలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వెంటిలేషన్ ఆఫీసర్ 2022 సంవత్సరం నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. అక్రమ వసూల్ల అధికారికి యాజమాన్యం ఉత్తమ అధికారిగా గుర్తించి అవార్డు ఇవ్వడం కొసమెరుపు. అక్రమ వసూళ్లకు పాల్పడిన అధికారిని వెంటనే గని నుంచి బదిలీ చేసి చర్యలు తీసుకోవాలని బాధితుడు ఏ వేణు జనరల్ మజ్దూర్ కార్మికుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

సీఎండీకి ఇచ్చిన ఫిర్యాదు

వెంటిలేషన్ ఆఫీసర్ వసూలు చేసిన వివరాలు

అధికారులను విచారించిన జీఎం

ఎస్సార్పీ-3గనిలో అధికారి అక్రమ వసూళ్లపై అధికారులను శ్రీరాంపూర్ జీఎం ఎం శ్రీనివాస్ విచారించినట్లు తెలిసింది. సేఫ్టీ ఆఫీసర్ మహేందర్, వెంటిలేషన్ ఆఫీసర్ అరుణ్ కుమార్, మేనేజర్ వెంకట్రావును జీఎం ఆఫీస్‌లో విచారించారు. గనిలో ఉద్యోగుల వద్ద అక్రమ వసూళ్లపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అక్రమ వసూళ్లపై విచారణ ఎదుర్కోవాల్సి వస్తుందని మందలించినట్లు తెలిసింది. గనిలో అక్రమ వసూళ్లపై విజిలెన్స్ అధికారులు సైతం విచారణకు రంగంలోకి దిగినట్లు తెలిసింది.

భూమి సేకరించకుండా తిప్పుకుంటున్నరు

- మంచిర్యాల ఆర్డీవోకు రామారావుపేట రైతుల వినతి

ఆర్డీవో శ్రీనివాస్ రావుకు వినతి పత్రం ఇస్తున్న రైతులు

జైపూర్, మే 24 : రామారావుపేట శివారులోని 129.03 ఎకరాలను ఇందారం ఓపెన్‌కాస్టు డంప్ యార్డు కోసం సేకరించేందుకు 2020లో నోటిఫికేషన్ ఇచ్చారని, 2022లో ఎంజాయ్‌మెంట్ సర్వే చేసి ఇప్పటికీ భూమిని సేకరించకుండా సింగరేణి యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తున్నదని బాధిత రైతులు వాపోయారు. ఈ మేరకు శనివారం మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస్ రావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నోటిఫికేషన్ తేదీ నుంచి భూమిని డెవలప్ చేసుకోకుండా వేచి చూస్తున్నామని పేర్కొన్నారు. తమతో సమావేశం నిర్వహించకుండా పరిహారం విషయం ఊసెత్తకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు వాపోయారు. ఇప్పటికీ బాధిత రైతులమంతా అనేకమార్లు ఆర్డీవో కార్యాలయానికి వచ్చి వెళ్లినా, సింగరేణి అధికారులు సమావేశానికి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా భూములు అవసరం లేదంటే అభివృద్ధిలోకి తెచ్చుకొని సాగుచేసుకుంటామని స్పష్టం చేశారు. సింగరేణి యాజమాన్యం స్పందించి, ఏదో విషయం తేల్చకపోతే ఇందారం ఓపెన్‌కాస్టు ఓబీ వాహనాలను అడ్డుకుంటామని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు ప్రజాప్రతినిధులు జిట్ట దేవయ్య, ముదాం రమేశ్, నామల తిరుపతి, జంగిలి యాదగిరి, పూదరి సత్తయ్య పాల్గొన్నారు.

ఆటో ఢీకొని ఒకరి మృతి

రాజన్న (ఫైల్)

జన్నారం, మే 24 : జన్నారం మండలం పొనకల్ గ్రామ శివారులోని చెక్కపెల్లికుంట వద్ద శుక్రవారం రాత్రి ఆటో ఢీకొని పొనకల్(అక్కపెల్లిగూడ)కు చెందిన గోలి రాజన్న(55) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ రాజవర్ధన్ తెలిపారు. మందపెల్లి నుంచి రాత్రి సైకిల్‌పై ఇంటికి వస్తుండగా, ఇందన్‌పెల్లి వైపు వెళ్తున్న ఆటో ఎదురుగా ఢీకొట్టింది. రాజన్న అక్కడికక్కడే మృతిచెందాడు. రాజన్నకు భార్య కళావతి, కొడుకు, కూతురు ఉన్నారు. కళావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గంజాయి పట్టివేత

బెజ్జూర్, మే 24 : బెజ్జూర్ మండలం కుష్ణపల్లి గ్రామ సమీపంలో బైక్‌పై తరలిస్తున్న 3.5 కిలోల గంజాయిని శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర నుంచి మంచిర్యాలకు సులుగుపల్లి గ్రామానికి చెందిన సిడాం సంతోష్ బెజ్జూర్ మీదుగా బైక్‌పై గంజాయి తరలిస్తున్నాడు. పక్కా సమాచారం మేరకు కుష్ణపల్లి వద్ద పట్టుకున్నారు. గంజాయి తరలించేందుకు రూ.10 వేలు తీసుకునేందుకు సంతోష్ ఒప్పుకున్నాడని ఎస్ఐ తెలిపారు. దాని విలువ రూ.86,970 ఉంటుందని పేర్కొన్నారు. గంజాయితో పాటు, బైక్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శనివారం రిమాండ్‌కు పంపినట్లు వెల్లడించారు.

ఇద్దరిపై కేసు

మంచిర్యాల అర్బన్, మే 24 : మంచిర్యాలలోని కాలేజ్‌రోడ్డులో గల ఓ ఇంట్లో జరిగిన బంగారు ఆభరణాల దొంగతనం ఘటనలో ఇద్దరు అనుమానితులపై శనివారం కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ ముత్తె ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నివాసముంటున్న ముక్త ప్రసాద్ ప్రతి రోజు జైపూర్ మండలం ఇందారంలోని రేషన్ షాపునకు వెళ్లి, సాయంత్రం తిరిగి ఇంటికి వస్తాడు. తన భార్య బయటకు వెళ్లే క్రమంలో ప్రతిసారీ ఇంటి పక్కన కిరాయికి ఉంటున్న చందా ప్రసన్నలక్ష్మికి ఇంటి తాళాలు అప్పగించి వెళ్లేది. ప్రతి రోజులాగే ఈ నెల 21న ఇంటికి తాళం వేసి, బయటకు వెళ్లారు. 22న తిరిగి వచ్చేసరికి ఇంట్లో బీరువాపైన ఉన్న 120 గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించకుండా పోయాయి. దీంతో పోలీసులకు ఫిరాయదు చేశారు. ఇంటి పక్కన కిరాయికి ఉంటున్న ప్రసన్నలక్ష్మితో పాటు, మరొకరిపై అనుమానం ఉన్నట్లు ప్రసాద్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

పాము కాటుతో కూలీ మృతి

తాండూర్, మే 24 : మండలంలోని రేపల్లెవాడలో కూలీ విష్ణుప్రసాద్ (52) శనివారం పాము కాటుతో మృతి చెందినట్లు ఎస్ఐ డీ కిరణ్‌కుమార్ తెలిపారు. మధ్యప్రదేశ్‌కు చెందిన విష్ణుప్రసాద్ రేపల్లెవాడలో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని, కూలీ చేసుకుంటున్నాడు. రోజులాగే శుక్రవారం పనికి వెళ్లి రాత్రి తలుపులు తెరిచి ఇంట్లో పడుకున్నాడు. ఈ క్రమంలో పాము కాటువేసింది. శనివారం తెల్లవారుజామున చూట్టూ పక్కల వారు గమనించి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ కిరణ్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. విష్ణుప్రసాద్ సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో చోరీ

కోటపల్లి, మే 24 : కోటపల్లి మండలం రొయ్యలపల్లి అంగన్‌వాడీ కేంద్రం-1లో చోరీ జరిగింది. శుక్రవారం రాత్రి కేంద్రం తలుపులు పగలకొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు.. పాలు, పప్పు ప్యాకెట్లు, గుడ్లను ఎత్తుకెళ్లారు. చోరీ జరిగిన విషయాన్ని అంగన్‌వాడీ టీచర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

శ్రీరాంపూర్, మే 24 : శ్రీరాంపూర్ ఏరియా అరుణక్కన గర్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. జైపూర్ మండలం కాన్కూరు గ్రామానికి చెందిన ఎన్ తిరుపతి తన బైక్‌పై వస్తుండగా, శ్రీరాంపూర్ అరుణక్కన గర్ వద్ద జాతీయ రహదారిపై ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తిరుపతి తలకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే మంచిర్యాల దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సంతోష్ వెల్లడించారు.

శ్రీనివాస్‌పై కేసు నమోదు చేయాలి

మందమర్రి, మే 24 : దివ్యాంగుడినైన తనను అవహేళనగా మాట్లాడి మానసిక వేదనకు గురి చేసిన మందమర్రి మున్సిపాలిటీ పరిధి నార్లాపూర్ గ్రామానికి చెందిన గోపతి శ్రీనివాస్‌పై కేసు నమోదు చేయాలని కోరుతూ పెద్దపల్లి సత్యనారాయణ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన ఏనుగు భీరయ్య తనతో ఫోన్‌లో మాట్లాడుతూ శ్రీనివాస్‌కు కాన్ఫరెన్స్ కలిపాడని, తాను లైన్‌లో ఉండగానే శ్రీనివాస్ తనను కుంటి సత్యనారాయణ అని అన్నాడని వాపోయాడు. మానసిక వేదనకు గురైన తాను శ్రీనివాస్‌పై ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ

ఆసిఫాబాద్ టౌన్, మే 3 : లయన్స్ క్లబ్ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు ఉబేద్ బిన్ యాహియా (తారక్) అందిస్తున్న సేవలు అభినందనీయమని పట్టణ సీఐ రవీందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి పంపిణీని శనివారం ఆయన ప్రారంభించారు. వారసంత కావడంతో జిల్లా కేంద్రానికి పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తారని, వారి దాహార్తి తీర్చడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక్, ముబాశిర్, పురఖాన్, మేరాజ్, యాఫాయి, ఉమర్ తదితరులు ఉన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

తాండూర్, మే 24 : ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రాజీవ్ యువ వికాస్ రుణాల మంజూరులో ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని తాండూర్ ఎంపీడీవో పీ శ్రీనివాస్ సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. మండల వ్యాప్తంగా 495 మంది లబ్ధిదారులకు కలెక్టర్ ద్వారా ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన మంజూరు పత్రాలు వచ్చాయని, సోమవారం నుంచి పంపిణీ చేస్తామన్నారు. రుణాలకు సంబంధించి మంజూరు ప్రక్రియ తుది దశకు చేరిందని, మంజూరు కోసం దళారులు ఎవరైనా ప్రలోభ పెట్టినా, డబ్బు వసూలు చేసినా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

నేడు రక్తదాన శిబిరం

బెల్లంపల్లి, మే 24 : మార్వాడీ యువ మంచ్ ఆధ్వర్యంలో పట్టణంలోని మహేశ్వరి భవన్‌లో ఆదివారం ఉదయం 10:30 నుంచి 2:30 గంటల వరకు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు శిబిరం కెప్టెన్ అఖిల్ జావర్, కన్వీనర రాజేందర్ లాహోటీ తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు.

ఉద్యోగోన్నతితో మరింత బాధ్యత

ఉద్యోగోన్నతి పొందిన కానిస్టేబుళ్లను అభినందిస్తున్న సీఐ అష్టలుద్దీన్

బెల్లంపల్లి, మే 24 : ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉద్యోగోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుందని బెల్లంపల్లి రూరల్ సీఐ అష్టలుద్దీన్ పేర్కొన్నారు. బెల్లంపల్లి పోలీస్ సర్కిల్ పరిధిలోని పలువురు కానిస్టేబుళ్లు హెడ్ కానిస్టేబుళ్లుగా ఉద్యోగోన్నతి పొందగా, శనివారం వారిని సీఐ అభినందించారు. పోలీసులు విధులను బాధ్యతాయుతంగా, అంకిత భావంతో నిర్వర్తించాలని సూచించారు. టూ టౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి ఏ వినోద్‌కుమార్, జీ శ్రీధర్, తాళ్లగురిజాల పోలీస్‌స్టేషన్ నుంచి డీ శ్రీనివాస్, పీ మురళి ఉద్యోగోన్నతి పొందారు.

శ్రీనివాస్‌కు గ్రూప్-2 ఉద్యోగం

గాజుల శ్రీనివాస్

రామకృష్ణాపూర్, మే 24 : క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధి రామకృష్ణాపూర్‌లోని రైల్వే స్టేషన్ ప్రాంతానికి దివంగత ఏఐటీయూసీ నాయకుడు గాజుల రాయమల్లు కొడుకు గాజుల శ్రీనివాస్ గ్రూప్-2 ఉద్యోగం సాధించాడు. 2014లో పంచాయతీ కార్యదర్శిగా ఎంపికై, కోటపల్లి మండల కేంద్రంలో, ఆ తర్వాత కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్నాడు. అలాగే గ్రూప్ 4లో కూడా విజయం సాధించాడు. గ్రూప్-2 ప్రిపేర్ అవుతున్న సమయంలో తండ్రి అనారోగ్యంతో మృతిచెందాడు. అయినా పట్టువిడువకుండా చదివి గ్రూప్-2 ఉద్యోగానికి ఎంపికయ్యాడు. తన తండ్రి కోరిక ప్రకారం గ్రూప్-1లో డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా ఉన్నానని పేర్కొన్నాడు. మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన గాజుల శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

బెల్లంపల్లి, మే 24 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో ఇంటర్, డిగ్రీ చదువుకొని ఉపాధి నైపుణ్యాలు పెంచుకునే లక్ష్యంతో ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలో 30 రోజుల పాటు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ ఆకిడి విజయసాగర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పూర్తిచేసి, 18 నుంచి 25 ఏళ్ల ఉన్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్, మెరుగైన అవకాశాలు పొందేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని వివరించారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్‌గా భావని ఎన్నిక

శ్రీరాంపూర్, మే 24 : తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మంచిర్యాల జిల్లా మహిళా కన్వీనర్‌గా శ్రీరాంపూర్‌కు చెందిన మద్దెల భవానిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల కాంతం తెలిపారు. శ్రీరాంపూర్‌లో జరిగిన సమావేశంలో నియామక పత్రం అందించారు. రాష్ట్ర కన్వీనర్, మానకొండూర్ మాజీ జడ్పీటీసీ కొండ్రా స్వరూప, నాయకులు ఆనంద్‌రావు, సుద్దాల లక్ష్మణ్, మీసాల సాయిలు, కాదాసి ప్రభాకర్, అనిల్ చంద్రమౌళి పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన

మాట్లాడుతున్న డీసీపీవో మహేశ్

ఆసిఫాబాద్ టౌన్, మే 24 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పలు చోట్ల కొనసాగుతున్న ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేశ్, హాజరై ఉపాధ్యాయులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. లైంగికదాడులకు గురైన బాలలను గుర్తించేందుకు అనుసరించాల్సిన విధానాలను వివరించారు. పిల్లలు ఎదుర్కొనే లైంగిక సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి గానీ, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు గానీ తెలియజేయాలని సూచించారు. తద్వారా వారి సమస్యలకు పరిష్కారంతో పాటు, సంబంధిత వ్యక్తులపై కేసుల నమోదుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ కో-ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

26 నుంచి లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ

ఆసిఫాబాద్ టౌన్, మే 24 : జిల్లాలో ఎంపికైన లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఈ నెల 26వ తేదీ నుంచి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ సోమేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నుంచి 190 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం మొదటి విడుతలో 107 మందిని ఎంపిక చేసిందని పేర్కొన్నారు. ఎంపికైన వారికి జనకాపూర్ రైతు వేదికలో 26వ తేదీ నుంచి 50 రోజుల పాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

నష్టపరిహారం అందించి ఆదుకోవాలి

తాండూర్, మే 24 : మండలంలోని నర్సాపూర్ జీపీ పరిధి బెజ్జాల గ్రామంలో విద్యుదాఘాతంతో మృతి చెందిన పశువులకు సంబంధించి గిరిజనులకు పరిహారం అందించి ఆదుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుర్సెంగ బాబురావు, యాపల సమ్మయ్య కోరారు. ఈ మేరకు శనివారం తాండూర్ తహసీల్దార్ జ్యోత్స్నకు వినతిపత్రం అందజేశారు. ట్రాన్స్‌ఫార్మర్ సమస